31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## స్థానిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల / మెట్ పల్లి, సెప్టెంబర్ 26 :** ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో

2లో

## ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం

◆అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి

◆పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

◆ఎల్లారెడ్డిపేట కళాశాలలో పీటీఎంకు హాజరైన కలెక్టర్



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26 :** ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న గ్రూప్‌లకు సంబంధించి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని,అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

2లో

## షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

◆రైతులతో చెరుకు ఫ్యాక్టరీ కమిటీ సభ్యుల ముఖాముఖి కార్యక్రమం

◆హాజరైన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల /మెట్ పల్లి, సెప్టెంబర్ 26 :** షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కట్టుబడి ఉందని, బ్యాంక్ లకు డబ్బులు చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర, సీడ్, హార్వెస్టింగ్ అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులకు చెరుకు సాగులో ఎదురయ్యే సమస్యలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా నన్నారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ చెరుకు సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని ఫ్యాక్టరీని విజయవంతంగా ప్రారంభించు కుంటానన్నారు. బ్యాంకులకు ప్రభుత్వం రూ.176 కోట్లు చెల్లించిందని, 20వేల ఎకరాల్లో చెరుకు పంటను రైతులు సాగు చేస్తారన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ ప్రారంభానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, చెరుకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల హార్వెస్టింగ్ సీడ్ సమస్యలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రఘునందన్ రావు, ఇండస్ట్రియల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.



## భవిష్యత్ తరాలకు ఐలమ్మ వీరగాథను చేరవేయ్యాలి

◆బర్దిపుర్ గ్రామంలో విగ్రహా అవిష్కరణలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** భవిష్యత్ తరాలకు ఐలమ్మ వీరగాథను చేరవేయ్యాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని బర్దిపుర్ గ్రామంలో విరవనిత చిట్యాల ఐలమ్మ విగ్రహా అవిష్కరణ లో జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం మండలం బర్దిపూర్ గ్రామంలో ధైర్యవనిత చాకలి ఐలమ్మ విగ్రహా విగ్రహన్ని ఎమ్మెల్యే గ్రామస్తుల కు అందిచగా గ్రామస్తులు, రజకసంఘ నాయకులు, మహిళలలో కలిసి ఆవిష్కరించారు. అనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సాధారణ రైతాంగ కూలీ మహిళగా ప్రారంభమైనా ఐలమ్మ, అన్యాయం చూసి తిరగబడ్డ అసాధారణ ధైర్య స్వభావం కలిగిన మహనీయురాలని, జమీందారీ దౌర్జన్యాలను, వలస పాలకుల అణచివేతను ఎదిరించి పోరాటానికి ముందడుగు వేసింది. ఐలమ్మ ధైర్యం వల్లే అనేక మంది కూలీలు, రైతులు పోరాట పంథాలో అడుగుపెట్టారు. ఆమె ఒక మహిళ అయినప్పటికీ 'స్త్రీలు వెనుకబడ్డవారు కాదు,సమాజ మార్పుకు ముందుం డగలరు' అని చాటి చెప్పింది. చాకలి ఐలమ్మ స్ఫూర్తి సామాజిక సమానత్వం, మహిళా శక్తి ప్రదర్శన ఇవన్నీ ఆమె చూపించిన మార్గమే. మన భవిష్యత్ తరాలకు ఆమె వీరగాథను చేరవేయడం ,విగ్రహాల ద్వారా స్ఫూర్తి కలిగించడం మన అందరి బాధ్యత అన్నారు. ఎమ్మెల్యేను పలువురు శాలువలతో సన్మాణించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సంఘం సాగర్,పిసు తిరుపతి రెడ్డి, నాయకులు కంఠం రమేష్, సున్నం సత్యం,దారిశెట్టి రాజేష్,అసతి పెద్ద రాజం,బట్టు రాజశేఖర్ లోసరం నర్సయ్య, ఓరుగంటీ రమేష్, లోసరం వినోద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## "స్థానిక" ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి

◆ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 26 :** నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టాటా టెక్నాలజీ లిమిటెడ్ తో కలిసి జిల్లా కేంద్రాల్లో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయగా, జగిత్యాలలోని ఏటిసి సెంటర్ ను శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించనున్న నేపథ్యంలో ఎటిసి సెంటర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఆర్డివో మధుసూదన్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్కు ప్రభుత్వం రూ.45 కోట్ల నిధులు ఖర్చు చేసిందని,యువతకు వృత్తివిద్య, నైపుణ్యం కల్గి ఉద్యోగాల్లో తప్పనిసరి ఉపాధి అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని యువత ఏటిసి సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేను అధికారి డా.నరేష్, తహసీల్దార్ వదందన్,ఎంపిడివో రమాదేవి,ప్రిన్సిపల్ రవీందర్,మాజీ కౌన్సిలర్లు చాంద్ పాష,బోద్ది శ్రీలత రామ్మోహన్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,యూత్ నాయకులు శరత్ రావు,అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,సెప్టెంబర్ 26 :** వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మను స్మరించుకున్నారు.చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు.సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత అని, ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటరమణ, ఏవో శశికళ,ఆరలు కిరణ్ కుమార్, వేణు, సైదులు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గ మాత మండపం వద్ద సామూహిక కుంకుమ పూజ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 26 :** మున్నూరు కాపు పటేల్ సంఘం మరియు యువజన సమైక్య సంఘాల ఆధ్వర్యంలో దుర్గ మాత మండపం వద్ద సామూహిక కుంకుమ పూజ ఘనంగా జరిగింది పురోహితులు భాస్కర్ శర్మ వేదమంత్రాలతో కుంకుమ పూజలో మహిళలు అత్యధిక పాల్గొన్నారు ప్రతి ఉద్యోగం 6 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ నిర్వాహకులు, పుప్పాల లింబాద్రి బొడ్ల ఆనందు బొడ్ల గౌతం జెట్టి మహేష్ సిగ్మా రాజు రాహుల్ రాణాప్రసాద్ త్రిలోక్ తదితరులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం

**మొదటి పేజీ తరువాయి...**
కళాశాల లోని లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం డాక్టర్, ఇంజనీర్ కాకుండా లాయర్, ఆర్కిటెక్, టీచర్, బిజినెస్ మ్యాన్ ఇతర రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ భవిష్యత్తు కోసం శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇంట్లో చదివించాలని తెలిపారు. తల్లి దండ్రుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో జూనియర్ కళాశాలలు మరింత బలపడి పూర్వవైభవం వస్తుందని తెలిపారు.కళాశాలలో గదులు ఇతర సమస్యలను తాను పరిష్కరి స్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతిరోజు కళాశాలలో జరిగే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని రాసుకొని వాటిని నిరంతరం సాధన చేయాలని తెలిపారు.అధ్యాపకులు అందరూ ఎప్పటికప్పుడు ముగుస్తున్న పాఠ్యాం శాలకు సంబంధించి పరీక్షలు నిర్వహిం చాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరూ ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రభుత్వానికి ప్రతిపాదనలు కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కలెక్టర్ సూచించగా, కళాశాలలో శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ , విద్యార్థులకు ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం, తదితర సమస్యలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లారు.తరగతి గదుల్లో అవసరమైన డెస్క్ లను వెంటనే సమకూరుస్తామని, ఆన్ అకాడమీ కోసం అవసరమైన డిజిటల్ బోర్డులు త్వరలోనే వస్తాయని, శిథిలావస్థలో ఉన్నకొన్నితరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని, త్వరలోనే నిర్మాణం చేపడుతామని కలెక్టర్ తెలిపారు.కళాశాలలో మైదానం, ఆవరణను కలెక్టర్ పరిశీలించారు. గడ్డి, పిచ్చిమొక్కలు శుభ్రం చేయించాలని ఎంపీడీఓ సత్తయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో దుర్గమాత దర్శనం

**-చందయ్యాపల్లెలో ఘనంగా అమ్మవారికి పూజలు**



**చురకలు ప్రతినిధి,బుగ్గారం, సెప్టెంబర్ 26 :** శ్రీ నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో చందయ్యాపల్లె హనుమాన్ టెంపుల్ అవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా ఐదవ రోజుశుక్ర వారం దుర్గమాత అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.శుక్రవారం పూజారి మధన్ మోహన్ అమ్మవారికి శాస్త్రోక్తం గా పూజలు చేయగా మాతలు, భక్తుల తో అమ్మవారి మండపం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది.అమ్మవారిని వివిధ రకాల పూలతో,రంగు,రంగుల వస్త్రాలతో అందంగా అలంకరణ చేయగా దుర్గామాత అమ్మవారు భక్తులకు విశేష దర్శనం ఇచ్చారు. సుహాసినిలు,భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి, దుర్గ మాతను భక్తి శ్రద్ధలతో కొలిచి అందరిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు పూజారి మధన్ మోహన్ ప్రసాదం వితరణ చేసినట్లు శ్రీ నవదుర్గ కమిటీ సభ్యులు మ్యాకల ధర్మయ్య, మ్యాకల వెంకటేష్, గాదె మహేష్,గద్దం మహేష్,గాదె పోచమల్లు,మ్యాకల భీమేష్, బియ్యల కొమురయ్య,కొంఢ్ర భీమేష్లు తెలిపారు. ఆదివారం అమ్మవారికి బోనాల కార్యక్రమం ఉంటుందని భక్తులందరు హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, గొట్టిముక్కుల కృష్ణా రెడ్డి, జి.లక్ష్మా రెడ్డి, సార మోహన్ రెడ్డి, రాచర్ల భూపతి, బియ్యాల మల్లయ్య, సార అనూష,సార భాగ్యమ్మ, మాధురి, ఎన్నం మంజుల, జి.కమల, జి.ప్రేమలత, సునీత, జి.భారతి,మ్యాకల లక్ష్మీ,కలమడుగు వెంకవ్వ, రాచకొండ జల, కలమడుగు లత, రాచర్ల లత,రాచర్ల మంజుల,గాదె రాజవ్వ,కొంఢ్ర చిలుకమ్మ,గాదె భాగ్యమ్మ, గాదె వెంకయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 26 :**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని , ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు.ఇట్టి ప్రోగ్రాంలో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు ,మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్,రాపర్తి ప్రసాద్,ప్రవీణ్ , కటకం లోకేష్,తొర్తి శ్రీనివాస్, రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్,సంపత్ ఈస0పల్లి మహేష్,ముదిగంటి కుమార్, అరవింద్ ,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ మాట్లాడుతూ హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 26 :** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రణుతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బండెల తిరుపతి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర, అనుపథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో విద్యార్థులకు ఏక్ పెడ్ మాకే నామ్ లో భాగముగా మొక్కల పెంపకం,పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై వ్యాస రచన,ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజారెడ్డి,అనుపత యూత్ ప్రతినిధులు మోతె అంజయ్య, కట్కం మధు సూడాన్,తోగిటి రాజేశం, కాలేజీ ఉపన్యసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ

**- జయంతి ఉత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 26 :** తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి కి చాకలి ఐలమ్మ నిదర్శనం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు స్వర్గీయ శ్రీమతి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా జువ్వా డి కృష్ణారావు మాట్లాడుతూ నాడు నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడి దోపిడీ దారులను పారదోలారని నాటి తిరుగుబాటు స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు అప్పటి నైజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారత సైన్యం సహకారంతో అఖండ భారత దేశంలో విలీనం అయ్యేంతవరకు వెనక తిరిగి చూడకుండా పోరాడారని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంత రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఎం బేరి నాగభూషణం సంఘ లింగం తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన

**-అమ్మవారికి పంచామృత అభిషేకాలు**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో శుక్రవారం భక్తులకు అమ్మవారు మహలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు,అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్శర్మ నిర్వహించారు.పంచ హరతులు,నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు.మండపంలో మహిళలు అమ్మవారికీ కుంకుమార్చన నిర్వహించి, అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహాదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది

**-చెరుకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం**
**బిజెపి రాష్ట్ర నాయకులు**
**-డాక్టర్ చిట్నేని రఘు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 25 :** ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది అని రైతుల ప్రయోజ నాలే ముఖ్యమని చెరుకు రైతులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో చెరుకు రైతులకు పెద్దదిక్కుగా ఉన్నటు వంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి అప్పుడు మా ఆధ్వర్యం లో 2014లో 1000మందితో మహా ధర్నా నిర్వహించమని ఆయన అన్నారు. 2019లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిం చాలని ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ నుంచి బోధన్ చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర చేశామని అన్నారు. చెరుకు రైతుల ప్రయోజనార్థం భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉన్నదని రైతుల



శ్రేయస్సును భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కోరుకుంటుందని డాక్టర్ రఘు అన్నారు.ముత్యంపేట చక్కెర కర్మాగారం ని తెరిపించడం వల్లఎన్నో కుటుంబాలు బాగుపడతాయని,చక్కెర కర్మాగారం చైర్మన్ కూడా కోరుట్ల నియోజకవర్గ రైతు బిడ్డకే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల పట్టణ కేంద్రంలోనీ పురాణిపేట, బ్రాహ్మణవాడ లో గల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల లలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులచే ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండుగలను చాలా వైభవంగా వేడుక




గా నిర్వహించడం గొప్ప విషయమని వారి విద్యావిధానం,పండుగల,సంస్కృతి సాంప్రదాయాల పట్ల వారు ప్రదర్శిస్తున్న టువంటి ఆసక్తి చాలా ఆదర్శనీయమ న్నారు.సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని,విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించడం జరుగుతుం దన్నారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు నృత్యాలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి,డబ్బ,ఇబ్రహింపట్నం, వర్షకోండ, బర్దిపుర్ తదితర గ్రామలలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రామలలోనీ ఐలమ్మ విగ్రహం వద్ద పులామలు వేసి జయంతినిర్వహించారు.అనంతరం మాట్లాడుతు తెలంగాణ గడ్డపై భూమికోసం ,భుక్తి కోసం విముక్తి కోసం,ఓ మాగువ మీరు చూపిన తెగువ ప్రతి బిడ్డకు స్ఫూర్తిదాయకమని,సాయుదపోరటం లో ఐలమ్మ స్ఫూర్తి తో ఇప్పటి యువత ముందుకునడవలన్నారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామల నాయకులు, రజకసంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో వెంకటేశ్వర స్వామి పల్లకిసేవ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్,యామాపుర్,వేములకుర్తి, వర్షకోండ,ఇబ్రహింపట్నం గ్రామాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా విజయదశమికి ముందు వెంకటేశ్వర స్వామి పల్లకి( శావ)సేవ గ్రామాల్లో కొనసాగుతుంది.శుక్రవారం ఆయా గ్రామాలకు చెందిన దేవాలయ కమిటీ సభ్యులు స్వామివారిని ప్రత్యేక పల్లకీలో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య స్వామివారిని అశ్వంపైన మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి వరకు వేడుకలు జరగన్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,26 :** భరత జాతికి దొరికిన ఆణిముత్యం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు స్వర్గీయ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ నీతి నిజాయితీకి మారుపేరని ఉన్నత విద్యావంతుడని నాడు పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే నేడు భారతదేశ అభివృద్ధికి ప్రధాన కారణంఅని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరమండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీామ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి జనార్ధన్ రిజ్వాన్ వసీమ్ లక్ష్మణ్ అశోక్ నవీద్ రామ్మోహన్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు తగిన జాగ్రత్తలు పాటించాలి

**-టీజీఎన్పీడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని,మెన్, మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు.మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్ధరణ టీంలు సిద్ధంగా ఉన్నాయని,ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న 1912టోల్ ఫ్రీ నంబర్లో సంప్రదించాలని పేర్కొన్నారు. తడిగా ఉన్న స్తంభాలను ముట్టుకోవద్దని, ట్రాన్స్ఫార్మర్ల దగ్గరకు వెళ్లకూడదని, రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని సూచించారు .తెగిపడిన,వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని,ఒకవేళ వినియోగ దారుల దృష్టికి వచ్చిన వెంటనే 1912 లో తెలియజేయాలని కోరారు.ముఖ్యం గా రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, కరెంటు మోటార్లను కాని,పైపులను కాని,ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు.వ్యవ సాయ పంపు సెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలన్నారు.రైతులు, వినియోగ దారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకోకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్తో పనులు చేయించు కోవాలన్నారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమని, ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు.

# బతుకమ్మ సంబరాలకు మహిళలు తరలి రావాలి

**-మంత్రి సీతక్క సునీతారావు పిలుపు**
**-సమావేశంలో పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** హైదరాబాద్ లోని గాంధీభవన్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జిల్లా అధ్యక్షురాళ్లతో సమావేశం నిర్వహించ గా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు. కాగా ఈ సమావేశానికి హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సాధికారిత.మహిళల బలోపేతంపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని విజయలక్ష్మి తెలిపారు.అలాగే సెప్టెంబర్ 29 సరూర్నగర్లో జరిగే బతుకమ్మ సంబరాలకు భారీ ఎత్తున మహిళలు తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు స్థాయిలో 10 వేల బతుకమ్మలతో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అన్నారన్నారు. తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి చాటే ఈ వేడుకలు, తెలంగాణ యొక్క విశిష్టత తెలియపరిచే విధంగా మహిళలు రావాలని తెలియజేయడం జరిగింద న్నారు. ఈ సమావేశంలో అయా జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు పాల్గొన్నట్లు విజయలక్ష్మి తెలిపారు.

# చేతికొచ్చిన పంట వర్షార్పణం..!

**-మొక్కజొన్న కంకులకు లాకలు**
**-తోటలోనే వర్షానికి తడుస్తున్న పంట**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందుతున్న వేళ కురిసిన అకాల వర్షం రైతుల వెన్ను విరిచింది.పంటలు వేసె క్రమంలో వర్షాలు లేక,కోత సమయంలో బారివర్షలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అన్నదాతలు అవస్థలు వర్ణనాతీతం గా మారింది.పలుచోట్ల కోసిన వరి పంటలు నీట తడవగా,పలు చోట్ల తోటల్లోనే మొక్కజొన్న పంట తడిసి ముద్దవుతుంది. జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మెక్కజోన్న పంటలు దెబ్బతి న్నాయి.గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ఇప్పటికే కోసిన మెక్కజోన్న పంటల కు లాకలు వస్తున్నయి.జగిత్యాల జిల్లా లో దాదాపు 35 వేల ఎకరాలలో మెక్కజోన్న పంటను వేశారు.ఇబ్రహీంపట్నం మండలంలో 8వేల 5 వందల ఎకరాల లలో మెక్కజోన్న సాగు జరిగినట్లు వ్యవసాయశాఖ అదికారులు తెలిపారు.జిల్లా వ్యప్తంగా గతరెండు ముడు రోజులుగా వాన కురవడంతో మొక్కజొన్న పంటలు నేలకోరగగా మండలలలో మెక్కజోన్న పంటలు నిటిలో మునీగాయి.ఇప్పటికే పలుచోట్ల మొక్కజొన్న పంటను కోసిన రైతులు కళ్ళల్లో ఆరబెట్టే పరిస్థితి లేక తోటలోనే ఉంచుకున్నారు.భారీ వర్షాల కారణంగా పలుచోట్ల తోటలోని మొక్కజొన్న మొలకలు ఎత్తి నష్టం జరిగింది. పలువురు రైతులు రోడ్లపైనే మొక్కజొన్న పంటను ఆరబెట్టిన వర్షాభావంతో చిందర కావటంతో పనిభారం పెరిగింది.చేసేదేమీ లేక రైతులు కూలీల సహాయంతో పంట రక్షణ కోసం



చర్యలు చేపడుతున్నారు. పలుచోట్ల మొక్కజొన్న తీవ్ర మొత్తంలో లాఖలు రావడంతో చేసేదేమి లేక పక్కకు పోసే పరిస్థితి నెలకొంది. పంటలు వేసిన క్రమంలో వర్షాలు లేక ఓమేరా రైతులు ఇక్కట్లు ఎదురు కోగా పంట చేతికి వచ్చిన సమయంలో భారీ వర్షాల కారణంగా తీవ్రనష్టాలపాలు అవుతు న్నామని అన్నదాత వాపోతున్నాడు. ఇప్పటికైన వ్యవసాయ శాఖ ఉన్నతాధి కారులు పరిశీలించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్య లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

**వర్షాలు తగ్గేవరకు మెక్కజోన్న కోతలు అపాలి**

**అకురాజ్ కుమార్ మండల వ్యవసాయ శాఖ (ఇబ్రహీంపట్నం)**

రైతులు మెక్కజోన్న పంటను కోసెందుకు వర్షాభావం తగ్గిన తర్వాత కోతలు చేయ్యాలి. ఇదువరకే కోసిన పంటను ఎత్తైన స్దలలో నిల్వాలు చేసుకోవాలి. నిరునిల్వలేకుండా చుసుకోని పంటను రక్షించుకోవాలి. కోసిన మెక్కజోన్న ను గుడులు,కంకులు తోటలలో ఉంచకూడదు రక్షణ చర్యలు తిసుకోవాలి.



# దుర్గాదేవి సన్నిధిలో ఎమ్మెల్యే సంజయ్ పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని భర్తీపురు గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి సన్నిధిలో జిల్లా కోరుట్ల నియోజకవర్గం శాసనసభ సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు రొట్టె కిషన్శర్మ మంత్ర చరణ మధ్య ఎమ్మెల్యే కు ప్రత్యేక హారతులు ఇచ్చి తీర్థప్రద విస్తరణ చేశారు.శరన్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం సాగర్,ఉలేంగ సాయికుమార్,ముత్యాల మల్లేష్,కర్క సుమన్,భీంకర్ ఆశీశ్,ద్దయ్యవార్ కిషన్,తిర్మణి రఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి సెప్టెంబర్ 26 :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల మెట్టుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వేల్ముల శ్రీనివాసరావు నియామక మైన సందర్భంగా ఆయనను రాష్ట్ర మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ ఘనంగా సన్మానం చేశారు మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ రావు జువ్వాడి నర్సింగారావు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చన

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల పట్టణంలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్కందమాత రూపంలో కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం వేదపండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యా కౌశిక గోవిందుల రాధాకృష్ణల ఆధ్వర్యంలో అమ్మవారికి మాతలచే సామూహిక కుంకుమార్చన తో మంగళవాయిద్యాలు వేలాది భక్తులకు అమ్మవారు దేదీప్య మానంగా ముగ్గురమ్మల మూలపుటమ్మ శోభాయ మానంగా కళకళలాడుతూ భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ జరిగిందని కనక దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

# పిహెచ్సిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 26 :** మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారిణి డా.మౌనిక ఆధ్వర్యంలో బతుకమ్మ. వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. మౌనిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆరోగ్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం మహిళ ఉద్యోగులందరు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీమహేష్ బిగితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 :** చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో చేపట్టగా,కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన





చేశారు.అనంతరం ఐలమ్మ చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా బీసీ సంక్షేమశాఖఅధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య సిఐలు నాగేశ్వరరావు మధుకర్ ఆర్ఐలు రమేష్ యాదగిరి ఏవో పద్మ ఎస్ఐలు పోలీస్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ దుర్గామాత

**-కుంకుమ పూజల్లో పాల్గొన్న 200 మంది మహిళలు**
**-అన్నదాన కార్యక్రమంలో 3500 మంది భక్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సద్దిమద్దుల సంఘం ఆవరణలో శ్రీదుర్గామాత యూత్ అసోసియేషన్ వారు 23వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత శుక్రవారం శ్రీలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు.శ్రీలక్ష్మీమతా అవతారం సందర్భంగా 200మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు రాచర్ల హనుమాన్ల శర్మ శ్రవణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్‌కు ఆర్థికంగా సహకరి స్తున్న అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామిని యూత్ అసోసియేషన్ వారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 3500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు దుర్గామాతను దర్శించు కున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శ్రీ దుర్గా మాత దీక్ష పరులు తదితరులు పాల్గొన్నారు.

# తుది దశ పనులు పూర్తి చేయాలి



**-తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలి**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తుది దశ పనులను పూర్తి చేయాలని, తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంకా మిగిలి ఉన్న వైరింగ్, పెయింటింగ్, ఇతర పనులను ఈ సెలవులు ముగిసేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.మంజూరు చేసిన బోర్‌ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత,ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి జాఫర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్,తిమ్మాపూర్ సర్పంచ్ రవీందర్ గుప్తా ఏఎంసీ డైరెక్టర్ మండే శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సూది రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**-ప్రపంచంలోనే పూలను పూజించే గొప్ప ప్రకృతి పండుగ బతుకమ్మ**
**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 26 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారనీ,ప్రపంచం లోనే పూలను పూజించే గొప్ప ప్రకృతి పండుగ బతుకమ్మ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతిగారు అన్నారు.తేదీ26-09-2025రోజున సాయంత్రం యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయసేవా పథకం & సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతిగారు మాట్లాడుతూ బతుకమ్మ పాటల ద్వారా తెలంగాణ చరిత్ర సంస్కృతి ప్రతిబింబి స్తుందనీ తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతిగారుఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జెల గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, ఒంగోలు గౌతమీ బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్, ఎం.డి తాజోద్దిన్, షాహినా సుల్తానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా మహానామ గోవిందు



**చురకలు ప్రతినిధి, హనుమకొండ సెప్టెంబర్ 26 :** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమకొండ నగరానికి చెందిన మహానామ గోవిందు ను నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ దళిత రత్న నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానని ఆయన అన్నారు.

# విద్యార్థుల చదువుల్లో తల్లిదండ్రులదే కీలక పాత్ర

**-ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 26 :** విద్యార్థుల చదువుల్లో తల్లిదండ్రులే కీలక పాత్ర వహించాలి అని కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం గుండారం జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ... అందరి ప్రోత్సాహంతో కళాశాల ర్యాంకులు సాధిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులకు సెల్ఫోన్ ఇవ్వకుండా చూడాలని అలాగే వాహనాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదివిస్తే ఫీజులు అవుతాయని అన్నారు. అదే ప్రభుత్వ కళాశాలలో ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని మరెన్నో సౌకర్యాలు ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ ర్యాంకులు సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. గత సంవత్సరం రాష్ట్రంలోనే గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సంచలనం సృష్టించింది అని అన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మంచిగా చదివేలా తల్లిదండ్రులు చూసి కళాశాలకు పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవెల్లి శంకర్ రాధారపు సదయ్య తో పాటు లెక్చరర్లు తిక్క రమేష్ ,బాబురావు జాలిగాం రమేష్, రూప, వసీమ ,వినోద నగేష్ మధుసూదన్ చిరంజీవి సంజీవ్ వంశీ ,శశికళ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 26 :** వీణవంకలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు లలితా దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భవాని దీక్ష స్వాములు వేణుగోపి ఆధ్వర్యంలో మోటం వెంకటేష్,రాయిశెట్టి కుమార్,తాటికొండ శివ, ఎదులాపూర్ రమేష్, నీల సుదర్శన్, నగేష్, రాకేష్,శ్రీకర్,వీణవంక శ్రీనివాస్, మోటం నరేష్ కుమార్, దాసారపు రాధాకృష్ణ, దాసారపు రాజేందర్. అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

**-లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి,సిరిసిల్ల మంజుల, గోషిక తార,దోమల లత,రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత,సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా,కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి అని" వివరాలు కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల,గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.

**సీసీ రోడ్డు వేయాలి**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం - రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో సీసీరోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం,హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య ఏపీఆర్ఓ రాజు,మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు గన్న మల్లారెడ్డి ,అంతేర్పుల గోపాల్ , పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానితులు గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 26 :** వీణవంక మండల పరిధిలోని ప్రజలు బతుకమ్మ,దసరా పండుగ సందర్భంగా ఊళ్ళలోకి వెళ్లే వారు తమ ఇండ్లకు తాళాలు వేసుకొని, వెళ్ళాలి.ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి.అలాగే పండుగ సందర్భంగా గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సెలవుల సందర్భంగా బతుకమ్మ వద్ద యువకులు బైకుల తో తిరుగుతూ ఆటంకాలు కల్గించోద్దు.ముఖ్యంగా మైనర్లకు తల్లితండ్రులు బైక్ లు ఇవ్వకూడదు. మానేరు పరివాహ ప్రాంతం లో నీరు ఎక్కువగా వస్తోంది. తమ పిల్లలను ఈత కు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మండల ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# మినీ స్టేడియం మంజూరుకు క్రీడా మంత్రి హామీ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 26 :** మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్రీడలు, యువజన శాఖామాత్యులు వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో నియోజకవర్గంలో క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటుతోపాటు ఫిషరీస్ రీప్రొడక్టివ్ సెంటర్, సెట్ విన్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నియోజకవర్గంలో క్రీడలకు సంబంధించి సదుపాయాల కల్పన, క్రీడా సామాగ్రి సమకూర్చుడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటిస్తూ మంత్రి వాకిటి శ్రీహరి కి మానకొండూర్ నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# లలితా పంచమి సందర్భంగా ఉపాంగ లలితా వ్రతం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 26 :** శరన్నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం మంచమి పట్టణంలోనే శ్రీ లలితాంబిక దేవాలయంలో అమ్మవారిని అందంగా అలంకరించారు. ఆశ్వయుజ శుద్ధ పంచమి శుక్రవారం 'ఉపాంగ లలితా వ్రతం' భక్తులు ఘనంగా ఆచరించారు. ఈ రోజున అమ్మవారి ఆలయంలో భజనను చేస్తూ,జాగరణ చేశారు. ఈ వ్రతాన్ని చేయడంవల్ల అమ్మవారి కటాక్షం లభించి సకలశుభాలు కలుగుతాయి.'త్రిపురత్రయం'లో రెండవ శక్తి స్వరూపిణి ఈ తల్లి.అందుకే శరన్నవరాత్రులలో వచ్చే పంచమిని లలిత పంచమి' అని అంటారు. చెరకుగడ, విల్లు, పాశము, అంకుశము ధరించి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి కుడి ఎడమలు సేవలు అందిస్తుండగా శ్రీ లలితా పరాభట్టారిక భక్తుల ఇక్కట్లు తొలగించి,అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది.కన్యలు మంచి భర్త కొరకు, ముత్తైదువులు దీర్ఘసుమంగళిగా అఖండ సౌభాగ్యం కొరకు ఈ నవరాత్రులలో అయిదవ రోజు'ఉపాంగ లలితా వ్రతం' ఆచరిస్తారు.అమ్మవారిని శ్రీ లలితా దేవి అలంకారం లో సహస్రనామ, అష్టోత్తర నామాలతో కుంకుమ పూజలు చేసి , ముత్తైదువలకు తాంబూలాలు ఇచ్చుకుంటారు.ముత్తైదువులను పిలిచి , సువాసినీ పూజలు చేస్తారు.కైలాస గౌరీ నోము కాని గ్రామ కుంకుమ నోము కాని నోచుకున్న వారు చాలా మంది ఈ రోజు ఉద్యాపన చేసుకుంటారు. కొంత మంది తమ గృహాల్లోనే సామూహిక లక్ష కుంకుమార్చనలు ఏర్పాటు చేసు



కుంటారు.బొమ్మల కొలువులు పెట్టు కున్న వారు పేరంటాలు చేసుకుంటారు. శ్రీ లలితా దేవి తనని కొలిచిన భక్తుల దారిద్ర దుఃఖాలు నశింపచేస్తుంది. కుంకుమ పూజలు సలిపేవారికి మాంగళ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. పంచమి నాడు శ్రీలలితాదేవి దేదీప్య మైన మూర్తిని మనస్సులో ప్రతిష్టించు కుని,'ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రేనమః' అని వీలైనన్ని సార్లు జపించుకుంటే అమ్మ మాతృమూర్తి యై చల్లగా చూస్తుంది.ఈ రోజున తెలుపు వర్ణం వస్త్రంతో అమ్మవారిని అలంకరిస్తారు.అలాగే పులిహోర, పెసర బూరెలు నైవేద్యంగా సమర్పిస్తారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

**-జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 26 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు శుక్రవారం తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ప్రిన్సిపల్ కే.రాజి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నారనీ అన్నారు.విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి ఫిజిక్స్ వాళ్ళ,ఖాన్ అకాడమీ, క్లాట్ ద్వారా శిక్షణ అందించడం జరుగుతుంది. పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి కళాశాలలో వారానికి ఒకరోజు స్పోర్ట్స్,గేమ్స్,హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తారు.కళాశాల మౌలిక వసతులు మైనర్ రిపేర్ కొరకు వీణవంక జూనియర్ కళాశాలకు 5, 30,000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు.కళాశాలకు పదివేల రూపాయలు స్పోర్ట్స్ మెటీరియల్స్ కొనుగోలు చేయడం జరిగింది. ముందస్తు కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌లో కీలక అడుగు

**-మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు ప్రారంభం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 26 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం శుక్రవారం మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలను లాంఛనంగా ప్రారంభించారు.మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంచే ముఖ్య ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో, పోలీసు కమీషనర్ జెండా ఊపి బ్లూ కోల్ట్స్ విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన మహిళా పోలీసులకు ప్రభుత్వ స్కూటీలను అందజేశారు.పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని తెలిపారు. వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడం వంటి విధులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా త్వరలోనే అన్ని ప్రాంతాలలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు అందుబాటులోకి రానున్నాయని సీపీ వెల్లడించారు. మహిళల భద్రతకు, ప్రజలకు మరింత చేరువగా పోలీసులు ఉండటానికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుర్వ్యాంకారంతోనే సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు

**- న్యాయమూర్తులను అవమానించడం న్యాయవ్యవస్థకు కలంకం**
**- నిందితులను ప్రాక్టీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలి**
**- ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యుడు జక్కనపల్లి గణేష్**

చురకలు ప్రతినిధి కరీంనగర్



**సెప్టెంబర్ 26 :** కుల దుర్వ్యాంకారంతోనే భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై సిద్దిపేట బార్ అసోసియేషన్ చెందిన ఇద్దరు న్యాయవాదులు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యుడు జక్కనపల్లి గణేష్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా న్యాయవాదుల వాట్సాప్ గ్రూప్ లలో సిద్దిపేట పట్టణానికి చెందిన మురళీమోహన్ రావ్ అను న్యాయవాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి "కనకపు సింహాసనంన..." అనే సామెతతో పోలుస్తూ అభ్యంతరకర పోస్ట్ పెట్టగా, దానిని పొద్దుటూరి శ్రీకాంత్ అనే మరో న్యాయవాది సమర్థిస్తూ "వెనకటి ఊరి శునకాలు మలం తినేవి, వెనకటి శునకాలు మళ్లీ వచ్చాయి అనుకోలేదు, ప్రస్తుతనికి ఢిల్లీలో ఒకటి లభ్యం అయింది" అని అసభ్యంగా వివరణతో కొనసాగించాడన్నారు. న్యాయవాదులు ప్రవర్తించిన తీరు న్యాయవ్యవస్థకు కలంకమని, వీరిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి సర్వోన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తి అయినప్పటికీ మనువాదులు ఆయనను అగౌరవ పరుస్తున్నారన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ వెంటనే నిందితులను ప్రాక్టీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.

# విజిబుల్ విధుల్లో ఇక మహిళా పోలీసులు

## -కరీంనగర్ సిపి గౌస్ ఆలం




**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 26 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మహిళా పోలీసు సిబ్బంది,అధికారుల ఆత్మస్థైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ఆలం ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు ఘనంగా మహిళా పోలీస్ కాన్ఫరెన్స్ జరిగింది.'సేఫ్ హాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ – నారి శక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్' అనే ముఖ్య ఉద్దేశ్యంతో కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్‌హాలు నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన మూడు రోజుల మహిళా నారీ శక్తి కార్యక్రమ సారాంశాన్ని జిల్లాలు మరియు కమీషనరేట్లలో కూడా అమలు చేసేందుకు ఈ సమావేశం నిర్వహిం చినట్టు తెలిపారు."పోలీసు శాఖలో 33 శాతం మహిళా నియామకాలు జరుగు తుండడం వలన,బాధిత మహిళలకు మహిళా పోలీసులు అందుబాటులో ఉండటం ద్వారా వారికి మరింత ఆత్మస్థైర్యం లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

**విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా భాగస్వామ్యం పెంపు**

ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంపొందిం చడమేనని సీపీ తెలిపారు. దీనిలో భాగంగా మహిళా పోలీసులను బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ధర్నాలు, రాస్తా రోకోలు వంటి శాంతి భద్రతల విధుల తో పాటు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడంలో మరింత క్రియాశీలంగా భాగస్వామ్యం చేస్తామన్నారు.అలాగే, మహిళా పోలీసులు నిత్యం వారి విధు ల్లో ఎదురయ్యే సమస్యలు, సందేహాలను అనుభవజ్ఞులైన అధికారులచేత నివృత్తి చేసి వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందిం చడానికి ఈ కార్యకరం దోహదపడు తుందని తెలిపారు.

**సీపీఆర్ శిక్షణ మరియు ఇతర అంశాలపై అవగాహన**

ఈ కార్యక్రమంలో భాగంగా, ఐ.ఎన్.ఏ.కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ పై శిక్షణ అందించారు. క్షేత్ర స్థాయిలో ఉండే పోలీసులు ఫస్ట్ రెస్పాండర్లా ఉంటారు కాబట్టి,సీపీఆర్‌పై అవగాహన ఉండటం వలన అనేక ప్రాణాలను కాపాడవచ్చని సీపీ తెలిపారు. అంతే కాకుండా,ఈ కాన్ఫరెన్స్‌లో ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హర్యాషా మ్మెంట్ చట్టం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వంటి ముఖ్య అంశాలపై మహిళా పోలీసులకు విస్తృతమైన అవగాహన,శిక్షణ కల్పిం చారు.ఈ కాన్ఫరెన్స్ మహిళా పోలీసుల వృత్తి పరమైన ఎదుగుదలకు, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పోలీస్ కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.),ఏసీపీలు మాధవి, యాదగిరి స్వామి, శ్రీనివాస్ జి , వెంకట స్వామి, ఇన్‌స్పెక్టర్లు శ్రీలత , ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , కిరణ్ కమీషనరేటులోని మహిళా పోలీసు సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వస్తినారి స్వశక్తి పోషణ అభియాన్ వేడుకలు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల సెప్టెంబర్ 26 :** స్వస్తినారి స్వశక్తి పోషణ అభియాన్, పోషణ మాసం అనే కార్యక్రమాలను కల్లెడ సెక్టార్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో కల్లెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అధ్యక్షతన పోషక అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఒక స్త్రీ శక్తి ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఆర్థికంగా కుటుంబం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.తల్లులు పిల్లలు పోషకాహారం తీసుకోవాలి అని అవగాహనా కల్పించారు. కిషోర్ బాలికలకు రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత దానివల్ల కలిగే నష్టాల గురించి , రక్తహీనత వల్ల అనేక రకాల నష్టాలు, కష్టాలు ఉంటాయని వారి కొన్ని అనుభవాలు పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు కల్లెడ పి హెచ్ సి డాక్టర్ మేడం మాట్లాడుతూ రక్తహీనత ఒక్కటే అనేక రకాల రుగ్మతలకు దారితీస్తుందని ఇది కేవలం ఒక లోప పోషణ ద్వారానే కాకుండా అనేక రకాలుగా వచ్చే అవకాశాలు ఉంటాయని వారు కచ్చితంగా మెడికల్ టెస్టు చేయించుకుంటూ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలి అని అన్నారు. ప్రతి ఒక్క మహిళ అన్ని రకాల టెస్టులు చేయించుకుంటూ మంచి పోషకాహారం తీసుకోవాలని 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలు చాలామంది ఎనిమియాకు లోన్ అవుతున్నారని ఆ పిల్లలలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అందుకోసం అంగన్వాడీ టీచర్స్ ఆశలు ఏఎన్ఎంలు గ్రౌండ్ లెవెల్లో తల్లులకి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఆడపిల్లల



పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మగ పిల్లలకు కూడా మోరల్ వాల్యూస్ తెలియజేస్తూ పిల్లల్ని ఆరోగ్యంగా పెంచడంతోపాటు కుటుంబం పద్ధతులు, సంబంధ బాంధవ్యాల విలువలను తెలియజేయాలని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకూడదని తెలియజేశారు. పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ టీచర్స్ మంచి పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలను తయారు చేసి స్టాల్ ఏర్పాటు చేశారు. పదార్థాల యొక్క విలువలను ప్రాధాన్యతను ప్రాముఖ్యతను తయారు చేసే పద్ధతులు తల్లులకి తెలియజేశారు. ఈ వేడుకల్లో ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, లావణ్య, రాజశ్రీ, అంగన్వాడీ టీచర్లు పుష్పలత, రాణి, కళావతి, గంగజల, ఆయాలు, ఆశాలు ఏఎన్ఎం ,పి హెచ్ సి హెల్త్ స్టాఫ్, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# విపై న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని విపై న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికమని టియుడబ్ల్యుజెఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విపై న్యూస్ కార్యాలయంపై ముస్కు అనిల్ అనే వ్యక్తి దాడికి పాల్పడి కార్యాలయంలోని ఫర్నీచర్ను ధ్వంసం చేయడం సరికాదని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి విపై న్యూస్ ఛానల్ వార్తలు ప్రసారం చేస్తే ముస్కు అనిల్ న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడన్నారు. దాడికి పాల్పడిన ముస్కు అనిల్ పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో 130వ చాకలి ఐలమ్మ జయంతి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,సెప్టెంబర్ 26 :** చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వాహించారు. బీజేపీ సీనియర్ నాయకులు దా.రఘు, బీజేపీ జిల్లా అద్యక్షులు యాదగిరి గారు, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నరేందర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు కల్లూరి సురేష్ బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్ పూల మాలలు వేసి ఐలమ్మ చేసిన పోరాటాలను జ్ఞాపకం చేసుకున్నారు ఈ కార్యక్రమం లో వన్నెల అంజయ్య కలికోట వేణు పుల్లూరి అంశయ్య బుచ్చిరాజం వన్నెల లక్ష్మణ్ పిప్పర దశరథం శంకర్ రాజయ్య లక్ష్మణ్ లక్ష్మీరాజం భూమయ్య రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధ్యాయుడు పోరెడ్డి దామోదర్ రెడ్డికి జాతీయ అవార్డు ప్రదానం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 26** : మానకొండూర్ మండలం పచ్చునుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పోరెడ్డి దామోదర్ రెడ్డి కి ప్రతిష్టాత్మక "నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025" కు ఎంపికయ్యారు. ఈ అవార్డు ను శారద ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ సంస్థ గురువారం హైదరాబాద్ లకిడికాపూల్ లోని భాస్కర ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం లో అందజేసారు. శారద ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతీ ఏడాది దేశవ్యాప్తంగా ఉత్తమ బోధన పద్ధతులు, సృజనాత్మక ఆవిష్కరణలు, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసిన వారిని గుర్తించి ఈజాతీయ అవార్డును అందజేస్తోంది. ఈ సందర్భంగా ఎమ్ ల్ సి మల్కా కొమురయ్య, సినీ నటుడు రఘు తదితరులు పోరెడ్డి దామోదర్ రెడ్డిని సన్మానించి మెమోంట్ అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషికి జాతీయ స్థాయిలో నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు రావడం ఆనందంగా ఉందని పోరెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. దామోదర్ రెడ్డి జాతీయ స్థాయి అవార్డు కు ఎంపిక కావడం పట్ల పచ్చునూరు గ్రామస్తులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందాన్నిస్తుంది

**-మంథనిలో దైవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**
**-శ్రీధర్ బాబును సన్మానించిన ఆలయాల నిర్వాహకులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 26 :** మంథని పట్టణంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం దైవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధల తో పలు దేవాలయాలను సందర్శించారు. మొదటగా మహాలక్ష్మి దేవాలయంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తొమ్మిది రోజులపాటు నిరోధికంగా జరుగుతున్న భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్, ఆలయ సేవకులు అవధానుల శ్రీనివాస్, మారుపాక నటరాజ్‌లు మంత్రిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ లలితా దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో నిర్వహించిన హోమగుండం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శ్రీ సీతారామ సేవాసదనం అధ్యక్షులు కర్నే హరిబాబు, నిర్వాహకులు నల్లగొండ హరి, దుద్దిళ్ల గణపతి, కొల్లారపు శ్రీనివాస్, ఆలయ అర్చకులు పల్లి మురళీధర్ మంత్రిని సన్మానించారు. అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబా దర్శించుకొన్న అనంతరం ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మనకంటి మురళీధర్ మంత్రిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ మంథనిలో దైవ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందం కలిగిస్తుందని ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో తృప్తినిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం తన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రి రమాదేవి సురేష్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశి భూషణ్ కాచే, బండ కిషోర్ రెడ్డి, పెంటరి రాజు, చొప్పకట్ల హనుమంతరావు, ఎక్కేటి అనంతరెడ్డి, ఆకుల కిరణ్, ఆరేల్లి కిరణ్, రావికంటి సతీష్ కుమార్, ఎల్లంకి సదానందం తదితరులు ఉన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 26 :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి.. చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకొండ రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య, డ్రై క్లీనింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూత్కూరి శివకృష్ణ , తిమ్మాపూర్ మండల్ ప్రెసిడెంట్, పున్నం శ్రీనివాస్ , బిజెపి నాయకుడు ఉప్పరపల్లి శ్రీనివాస్, మునిగంటి కుమార్, చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు, కిట్టు, మైలారం శ్రీనివాస్, తడిగొప్పుల సతీష్, మైలారం శ్రీనివాస్, కొల్లూరి కుమార్, కిరణ్, తొట్టి శ్రీనివాస్, మహేష్, గంగిపల్లి రాజు, గంగిపల్లి విష్ణు, గంగిపల్లి నాగరాజు, రాజు, పంతంగి రవి, వల్లంపాటి శ్రీనివాస్ మునిగంటి లింగయ్య బాలరాజ్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల జిల్లాలో మొక్కజొన్నకు కనీస మద్దతు ధర కల్పించే విధంగా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రటరీకి లేఖ రాశాడు. జగిత్యాల జిల్లాలో సుమారు కలకల ఎకరాల్లో రైతులు వరిసాగు చేయడంతో పాటు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారని, ఖరీఫ్లో 30వేల ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళారులకు అడ్డుకట్ట వేసేందుకు సకాలంలో ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గత ఏడాది మొక్కజొన్న పంటకు మద్దతు కల్పించడానికి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో మొక్కజోన్నకు రూ.2400 మద్దతు ధర ప్రకటించారని, రైతాంగానికి అండగా నిలిచేలా అక్టోబర్ 6 నుండి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు



**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్డులో స్వప్న బార్లో ఈనెల 25న అర్ధరాత్రి జరిగిన హత్యకేసులో నిందితుడైన చరణ్ జీత్ సింగ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్వప్నబార్లో ఈనెల 25న అర్ధరాత్రి జరిగిన హత్యలో నిందితుడైన చరణ్ జీత్ సింగ్ ను శుక్రవారం మధ్యాహ్నం హస్నాబాద్ శివారులోని శివాజీ ఇసుక డంపు వద్ద అదుపులోకి తీసుకున్నామని, విచారణ జరిపి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. హత్య కేసులో నిందితున్ని అతి తక్కువ సమయంలో పట్టుకొని అరెస్టు చేసిన టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు రవికిరణ్, కుమారస్వామి, పోలీస్ సిబ్బందిని డిఎస్పీ రఘుచందర్ అభినందించారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు రవికిరణ్, కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సమాన హక్కుల కోసం

# పోరాటం చేసిన వీరవనిత



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 26 :** సమానహక్కుల కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తహసీల్దార్ నాగార్జున అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని తిరిగి ప్రజల్లో నాటడమే ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం, భూహక్కుల కోసం, సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం ఏ ముఖిద్, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, గ్రామ నాయకులు చిలుముల గంగారం, సుతారీ తిరుపతిరెడ్డి, రత్నాకర్ రావు, రాజగోపాల్, అనుమల్ల రాజ్ కుమార్ రజక సంఘ సభ్యులు ఓరుగంటి భీమ రాజం, రజక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమార్చనతో కళకళలాడిన అమ్మ వారి మండపం



**చురకలు విలేఖరి, జగిత్యాల, సెప్టెంబర్, 26 :** కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్కందమత రూపంలో కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా సాయంత్రం వేదపండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యా కౌశిక గోవిందుల రాధాకృష్ణ గార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి మాతలచే సామూహిక కుంకుమార్చన తో మంగళవాయిద్యాలు వేలాది భక్తులకు అమ్మవారు దేదీప్య మానంగా ముగ్గురమ్మల మూలపుటమ్మ శోభాయ మానంగా కళకళలాడుతూ భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ జరిగిందని కనక దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## చాకలి ఐలమ్మ జయంతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 26 :** హుజురాబాద్ పట్టణంలో సమరయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి శుక్రవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకులు చిలుకమారి శ్రీనివాస్ మాట్లాడుతూ భూస్వామ్య, పెత్తందారి వ్యవస్థపై తిరుగుబాటు చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలం రజక సంఘం అధ్యక్షులు సుంకరి రాజమౌళి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, బి. సి ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, ఇప్ప కాయల సాగర్, సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి బి ఆర్ ఎస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, చంద్రగిరి కుమార్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకట్ గౌడ్, సందెల వెంకన్న వెంకన్న, శ్రీకాంత్, ఇప్పలపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు